ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం15
జూన్ 2025





# యాదగిరి షా పాహిమాం... పాహిమాం!!

## కిటకిటలాడిన యాదగిరి పరిసరాలు

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధి భక్తజనులతో కిటకిటలాడింది ఉదయం 7 గంటలకు మొదలైన దర్శనాలు రాత్రి 10 గంటల వరకు జరిగాయి ఆర్జిత పూజల్లో కూడా భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు కిటకిటలాడాయి భక్తజనుల సందోహం ఎక్కువ కావడంతో అధికారులు ఏర్పాటు సారించారు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎస్ వెంకట్రావు డిప్యూటీ కార్యనిర్వణాధికారి దొర్బాల భాస్కర శర్మ ఏఈవోలు గజ్వేల్ రమేష్ బాబు, గజ్వేల్ రఘు తదితరులు భక్తుల ఏర్పాటులను పర్యవేక్షించారు. శ్రీ స్వామి వారి దర్శనార్థమై విచ్చేయు భక్తుల సౌకర్యార్థము ప్రతిరోజు భక్తులకు ప్రసాద వితరణ చేయుటకు కార్యనిర్వహణాధికారి వెంకట్రావు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇట్టి కార్యక్రమం ప్రారంభించారు. వారములో ఆరు రోజులు పులిహోర ప్రసాదము, ప్రతి శనివారము రోజున లడ్డూ ప్రసాద భక్తులకు చేయనున్నారు. శనివారం సందర్భంగా లడ్డు ప్రసాదం భక్తులకు వితరణ గావింపబడినది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి %వా% వెంకట్రావు, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహమూర్తి మరియు ఆలయ అర్చకులు , అధికారులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం శ్రీ పంచమ వేద కూచిపూడి నృత్యాలయం (విజయవాడ)వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించబడింది.








**శ్రీస్వామివారి ఆదాయము రూ.49,88,217 శ్రీస్వామి వారిఆదాయము రూ.49,88,217 సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వాణా అధికారి తెలిపారు.**

**శ్రీ స్వామి వారికి 2500 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | |
|---|---|
| కళ్యాణ కట్ట | 1,25,000/- |
| ప్రధాన బుకింగ్. | 2,48,250/- |
| సుప్రభాతం. | 11,900/- |
| బ్రేక్ దర్శనం. | 3,36,900/- |
| వ్రతాలు | 2,58,400/- |
| వాహన పూజలు | 19,200/- |
| %ఎXప్రా% దర్శనం | 8,10,000/- |
| ,ప్రచారశాఖ | 25,600/- |
| పాతగుట్ట | 72,590/- |
| కొండపైకి వాహన ప్రవేశం | 5,72,500/- |
| యాదబుషి నిలయం | 1,41,600 /- |
| సువర్ణ పుష్పార్చన | 1,05,916/- |
| శివాలయం | 14,000/- |
| శాశ్వత పూజలు. | 5,000/- |
| పుష్కరిణ | 1,000/- |
| ప్రసాదవిక్రయం | 16,00,780/- |
| లాకర్స్ | 440/- |
| అన్నదానం | 1,16,829/- |
| లీజెస్ | 5,22,312/- |





## ఆకట్టుకున్న వయోలీన్ ప్రోగ్రామ్

సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఆహత సంగీతాలయంలి లిజయసూర్య వారి శిష్య బృందం (హైదరాబాద్ ) వారిచే భక్తి సంగీతం వయోలీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయోలిన్ కళాకారుని గొట్టిపర్తి చైత్రశ్రీ తన ప్రతిభను కనబరిచారు.



